కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

సిటీబ్యూరో, జూలై 4 (నమస్తే తెలంగాణ)/అంబర్ పేట/బండ్లగూడ: నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారస్తులపై ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు తనిఖీలు కొనసాగిస్తూనే ఉన్నారు. గురువారం టొలిచౌకీ హోటల్ రుమాన్‌లో వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లు.. గచ్చిబౌలి ఫోర్ సెషన్స్ మల్టీకజిన్ రెస్టారెంట్‌లో ఆహార ప్యాకింగుల గడువు ముగిసినట్లు గుర్తించారు.

శివం మెస్‌కు రూ.10 వేల జరిమానా..

ఓయూ సిగ్నల్ వద్ద ఉన్న శివం మెస్‌లో జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డా.హేమలత, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. నిల్వ ఉన్న బిర్యానీ, కర్రీస్, చికెన్.. వంటి ఆహార పదార్థాలు పాడైపోయి ఉండటాన్ని గమనించి.. శాంపిళ్లను ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. యజమానికి రూ.10 వేల జరిమానా విధించారు. శాంపిళ్ల రిపోర్టు నెగెటివ్‌గా వస్తే మెస్‌ను సీజ్ చేస్తామని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

అయ్యంగారి బేకరీకి రూ.9 వేలు..

నాణ్యతా ప్రమాణాలు పాటించని బండ్లగూడలోని కాలిక నగర్‌లో ఉన్న అయ్యంగారి బేకరీకి ఫుడ్ స్టేఫీ అధికారులు రూ.9 వేలు జరిమానా విధించారు.

బాంబు ఉందని బెదిరించిన యువకుడి అరెస్ట్

బేగంపేట: పీకల దాకా మద్యం సేవించి అల్ఫా హోటల్‌లో బాంబు ఉన్నదని బెదిరించిన యువకుడిని మార్కెట్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన షేక్ నసీం(19) శంషాబాద్‌లో ఉంటున్నాడు. ఈ నెల 2న కోల్‌కత్తాకు వెళ్లి వచ్చిన అతడు సికింద్రాబాద్‌లో రైలు దిగి పీకల దాకా మద్యం తాగాడు. అల్ఫా హోటల్‌లో బాంబు ఉందంటూ 100కు డయల్ చేశాడు. పోలీసులు తనిఖీలు చేపట్టి ఉత్తుత్తి కాల్‌గా తేల్చారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నసీంను అరెస్ట్ చేశారు.

మద్యం మత్తులో రోడ్డుపై యువకుల హంగామా

బాటసారులపై దాడులు

వాహనంపై ఎమ్మెల్యే స్టిక్కర్.. సైరన్

కేసు నమోదు చేసిన పోలీసులు

బడంగ్‌పేట, జూలై 4: మందు బాబుల ఆగడాలకు హద్దూ అదుపు లేకుండా పోయింది. మధ్యాహ్నం సమయంలోనే పీకలదాక తాగి రోడ్డుపై హల్‌చల్ చేశారు. పైగా కారుకు ఎమ్మెల్యే స్టిక్కర్ పెట్టుకొని.. సైరన్ మోగిస్తూ హంగామా సృష్టించారు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాలాపూర్‌కు చెందిన చిగిరింత నర్సింహ రెడ్డి కుమారుడు చిగిరింత యశ్వంత్ రెడ్డి బాలాపూర్ చౌరస్తా నుంచి జిల్లెలగూడ వైపు వస్తున్న క్యాబ్ డ్రైవర్ సాయి కుమార్‌ను అడ్డగించారు. వాహనానికి తగిలించావంటూ యశ్వంత్ రెడ్డి, అతడి స్నేహితులు నలుగురు కలిసి జిల్లెలగూడ సామయాదిరెడ్డి గార్డెన్ సమీపంలో సాయికుమార్‌ను చితక బాదారు. రోడ్డుపై వెళ్తున్న వారిని సైతం వదలకుండా దాడులు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

ఒడిశా కేంద్రంగా గంజాయి దందా

ఎనిమిది మంది అరెస్ట్,

రూ.61 లక్షల విలువజేసే గంజాయి సీజ్

సిటీబ్యూరో, జూలై 4(నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా చేస్తున్న ముఠా గుట్టును స్థానిక పోలీసులతో కలిసి హెచ్‌న్యూ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో మొత్తం 8 మంది నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.61 లక్షల విలువజేసే 155 కిలోల గంజాయి, కారు, ఆటో, 9 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్, హెచ్‌న్యూ డీసీపీ వైవీఎస్.సుదీంద్ర కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన మనజిత్ ధాలి అలియాస్ జిత్తు గంజాయి సరఫరా చేస్తాడు. అతడు అదే ప్రాంతానికి చెందిన అనిల్ ధనజి ఘనాటే, సుషాంత్ మిస్త్రి, సుమంత్ మండల్, ప్రసన్‌జిత్ మిస్త్రిలను తన అనుచరులుగా పెట్టుకుని, వారితో కలిసి ఇతర రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలో మల్కాన్‌గిరి పోలీసులు 2019లో గంజాయి సరఫరా చేస్తుండగా నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. ఆ తరువాత 2021లో 2000 కిలోల గంజాయి సరఫరా చేస్తూ.. మరోసారి డొంకరాయి పోలీసులకు తన అనుచరులతో సహా పట్టుపడ్డాడు. ప్రధాన నిందితుడితో పాటు అతడి అనుచరులు ప్రస్తుతం ఈ రెండు కేసుల్లో కోర్టులో విచారణ ఎదుర్కొంటున్నారు. కాగా, సంగారెడ్డి జిల్లాకు చెందిన చిన్నరాథోడ్ గోవింద్ ఈ ముఠా వద్ద ట్రాన్స్‌పోర్టర్‌గా పనిచేస్తున్నాడు. ముఠా సభ్యుల ఆదేశాల మేరకు చిన్నరాథోడ్ ఆయా ప్రాంతాలకు తన వాహనంలో గంజాయి రవాణా చేస్తున్నాడు. ఇదిలా ఉండగా.. నగరంలోని మంగళ్‌హాట్ ప్రాంతానికి చెందిన లఖన్‌సింగ్ అలియాస్ లఖన్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్. పలు నేరాలతో సంబంధం ఉన్న లఖన్ స్థానికంగా గంజాయి విక్రయిస్తుంటాడు. గతంలో కూడా ఇతడిపై ఎన్‌డీపీఎస్‌తో పాటు పలు కేసులు ఉన్నాయి. అంతేకాకుండా రెండుసార్లు స్థానిక పోలీసులు పీడీ చట్టం కూడా ప్రయోగించారు. అయినా.. అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. గత పదేండ్లుగా గంజాయి దందా నడుపుతున్న లఖన్.. ఏడాది కాలంగా స్థానిక పోలీసులకు దొరకకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. లఖన్‌సింగ్ ఒడిశాకు చెందిన అంతర్రాష్ట్ర గంజాయి సరఫరా దారుడైన మంజిత్ ధాలి అలియాస్ జిత్తు వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, చిన్నరాథోడ్ ద్వారా నగరానికి రవాణా చేస్తున్నాడు. అనంతరం నగరంలో తెలిసిన వినియోగదారులతో పాటు స్థానిక విక్రయదారులకు గంజాయి విక్రయిస్తాడు. అతడి వద్ద ఆసిఫ్‌నగర్‌కు చెందిన జి.దేవ్‌రాజ్‌సింగ్ అలియాస్ కల్లు గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న హెచ్‌న్యూ పోలీసులు ఆసిఫ్‌నగర్, హబీబ్‌నగర్, కాంచన్‌బాగ్ పోలీసులతో కలిసి మొత్తం 8 మంది గంజాయి విక్రయదారుల ముఠాను పట్టుకుని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

మరో కేసులో....

మరో కేసులో హాష్ ఆయిల్ విక్రయిస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర డ్రగ్స్ విక్రయదారులను సౌత్-వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.8.65 లక్షల విలువ జేసే 1.275 కిలోల హాష్ ఆయిల్, ద్విచక్ర వాహనం, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కొర్ర బాబు అలియాస్ డేవిడ్(30), ఒడిశాకు చెందిన చందనకుమార్ చౌదరి, విజయవాడకు చెందిన యద్ధన్నపుడి ధన్‌రాజ్(27) కలిసి గంజాయి, హాష్ ఆయిల్ వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తుంటారు. గురువారం ఉదయం నాంపల్లిలోని భీమ్‌రావు బాడా ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ హాష్ ఆయిల్ విక్రయిస్తుండగా.. సమాచారం అందుకున్న సౌత్ వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

డాక్టర్ సాల్మన్‌రాజ్‌పై చర్యలు తీసుకోవాలని డీసీ రమేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఏలు

ఏఎంహెచ్‌వో సాల్మన్‌రాజ్ వేధింపులు తట్టుకోలేం

ఎస్ఎఫ్ఏల ఆందోళన..డీసీకి ఫిర్యాదు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 4: మూసాపేట సర్కిల్ ఏఎంహెచ్‌వో సాల్మన్‌రాజ్ వేధింపులు తట్టుకోలేకపోతున్నామని, పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఏలు, కార్మికులను ముప్పుతిప్పలు పెడుతున్నారని, చట్టపరంగా అతడిపై చర్యలు తీసుకోవాలని మూసాపేట సర్కిల్ పరిధిలోని శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్స్(ఎస్ఎఫ్ఏ) మూకుమ్మడిగా ఆందోళన చేశారు. సర్కిల్ కార్యాలయంలో గురువారం బైఠాయించి నిరసన తెలిపారు. ఈ మేరకు ఉప కమిషనర్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఏలు మాట్లాడుతూ.. సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పారిశుధ్య కార్మికులు ఎదర్కొంటున్న సమస్యలను ఉప కమిషనర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. చనిపోయిన, అనారోగ్యంతో బాధపడుతున్న పారిశుధ్య కార్మికుల స్థానంలో కొత్తవారిని నియమించాలని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వాల్సిన సున్నం, బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు సకాలంలో ఇవ్వడం లేదని, ఇచ్చిన సామగ్రిని కూడా అరకొరగా ఇస్తున్నారని ఆరోపించారు. సమావేశం తర్వాత డాక్టర్ సాల్మన్‌రాజు రెచ్చిపోయి.. 'నా పైనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారా? మీకు అంత దమ్ముందా? మీ అంతు చూస్తాను?' అని బెదిరించడమే కాకుండా..'మీరు ఎలా డ్యూటీ చేస్తారో చూస్తా'నని బెదిరించారని, తీవ్ర పరుష పదజాలంతో దుర్భాషలాడి ఎస్ఎఫ్ఏలపై వ్యక్తిగతంగా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. సర్కిల్ ఎస్ఎఫ్ఏలంతా బాధపడేలా వ్యవహరించిన సాల్మన్‌రాజ్ తీరును నిరసిస్తూ ఎస్ఎఫ్ఏలంతా కలిసి మూకుమ్మడిగా విధులను బహిష్కరించి ఆందోళన చేసినట్టు తెలిపారు. కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ ఫైల్స్ సంతకాలు పెట్టాలంటే ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి, ఎస్ఎఫ్ఏలపై వేధింపులకు పాల్పడుతున్న ఏఎంహెచ్‌వో సాల్మన్‌రాజ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈడీ దూకుడు.. 1.2 కిలో బంగారం స్వాధీనం

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): మైనింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అతడి సోదరుడు మధుసూదన్ రెడ్డిపై కేసు నమోదు చేసిన ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. కేసులో భాగంగా వీరిద్దరినీ పలుమార్లు విచారించిన ఈడీ, పటాన్ చెరులోని యాక్సిస్ బ్యాంక్‌లో ఆయనకు సంబంధించిన బ్యాంకు లాకర్లను తెరిచింది. అందులో 1.2 కిలోల బంగారం, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన పలు పత్రాలు ఉన్నట్లు ఈడీ గుర్తించింది. దీంతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేరుతో రిజిస్టరైన సుమారు రూ.కోటి విలువైన 1.2 కిలోల బంగారు బిస్కెట్లను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు రియల్ ఎస్టేట్ డాక్యుమెంట్లు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అక్రమ మైనింగ్ ద్వారా నిందితులు సుమారు రూ.300 కోట్లు సంపాదించినట్టు ఈడీ చెబుతున్నది.

హైదర్షాకోట్.. కారులో మృతదేహం

మణికొండ, జూలై 4: మద్యం సేవించి కారులోనే నిద్రించిన క్యాబ్ డ్రైవర్ మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు దర్యాప్తు చేపట్టారు. ఇది ఆత్మహత్యా..? హత్యా.? తేల్చేందుకు క్లూస్ టీంతో నార్సింగ్ పోలీసులు రంగంలోకి దిగారు. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. హైదర్షాకోట్ నివాసి అయిన శ్రీనివాస్ క్యాబ్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొన్నిరోజులుగా శ్రీనివాస్ మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ సభ్యులతో ప్రతి రోజు గొడవ పడుతూ ఇంటికి రాకుండానే కారులో నిద్ర పోతుంటాడు. బుధవారం సైతం పీకల దాకా మద్యం సేవించి కారులోనే నిద్రపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. శ్రీనివాస్ మృతిపై అనేక అనుమానాలున్నాయని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు క్లూస్ టీమ్‌ను రప్పించినట్టు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

ఆటో డ్రైవర్లపై వేధింపులు ఆపాలి

నిరసన కార్యక్రమంలో పి.శ్రీకాంత్, కె.అజయ్ బాబు

చిక్కడపల్లి, జూలై 4: ఫ్రీ బస్ స్కీమ్‌తో నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన ప్రభుత్వం.. స్పెషల్ డ్రైవ్ పేరుతో ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని ఆటో డ్రైవర్లు మండిపడ్డారు. తక్షణమే వేధింపులు ఆపాలని, ఫ్రీ బస్ స్కీమ్‌తో నష్టపోయిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4,500 ఇవ్వాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఆర్‌టీడబ్ల్యూఎఫ్- సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీకాంత్, కె.అజయ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో ఆటో డ్రైవర్లపై ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసు అధికారులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌కు వ్యతిరేకంగా గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఏఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.లక్ష్మణ్, డీఎల్.మోహన్, మల్లేశ్, కిరణ్, ఆంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు భరించలేక..

తల్లితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

నిందితులను అరెస్టు చేసిన కందుకూరు పోలీసులు

కందుకూరు, జూలై 4: వేధింపులు భరించలేక ఓ మహిళ తన తల్లితో కలిసి భర్తను హత్య చేసింది. ఈ ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని గంధం సుక్కమ్మ కూతురు స్వప్న వివాహం 12 ఏండ్ల కిందట నల్గొండ జిల్లాకు చెందిన పరమేశ్(37)తో జరిగింది. ఇటీవల పరమేశ్ నిత్యం భార్యను వేధించడం మొదలు పెట్టాడు. మనస్తాపం చెందిన ఆమె పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంటున్నది. పరమేశ్ అత్తారింటికి కూడా వెళ్లి.. అక్కడ కూడా భార్యను వేధించాడు. భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. దీంతో తన వద్దకు రావొద్దంటూ భార్య స్వప్న చెప్పడంతో.. విడాకులు ఇవ్వాలంటూ గొడవ పడ్డాడు. బుధవారం కూడా విడాకులు కావాలంటూ వేధించడంతో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. పరమేశ్ తీరుతో విసిగిపోయిన స్వప్న, ఆమె తల్లి సుక్కమ్మతో కలిసి ఎలాగైనా అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన పరమేశ్‌ను పథకం ప్రకారం తల్లీకూతురు కలిసి అతడి తలపై కర్రతో కొట్టారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని ఇంట్లో నుంచి తీసుకెళ్లి పొలంలో పడుకోబెట్టారు. గురువారం ఉదయం గ్రామస్తులు పోలీసులకు సమాచారమివ్వడంతో.. ఇన్‌స్పెక్టర్ సీతారామ్ వెంటనే డాగ్, క్లూస్ టీమ్‌లను రప్పించారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ లక్ష్మీకాంత రెడ్డి సందర్శించి.. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లభించిన ఆధారాలతో నిందితులను పట్టుకోవడంలో మహిళా కానిస్టేబుల్ సుమలత చాకచక్యంగా వ్యవహరించినట్లు సీఐ తెలిపారు. మృతుడి సోదరి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సీతారామ్ తెలిపారు.

అక్షయ్ ఎన్‌క్లేవ్‌లో కుక్కల బెడద

ఏడేండ్ల బాలిక సహా మరో

ఆరుగురిని కాటేసిన శునకం

బాలానగర్, జూలై 4: ఫతేనగర్ డివిజన్ పరిధి అక్షయ్ ఎన్‌క్లేవ్‌లో కుక్కల బెడద అధికమైంది. ఓ పిచ్చి కుక్క కాటు వేస్తుందని జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారమిచ్చినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్క నుంచి కాపాడాలని స్థానికులు సంబంధిత అధికారులకు ఫోన్ చేయగా.. 48 గంటల తర్వాత సిబ్బంది వస్తారని చెప్పడం బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 48 గంటల్లో ఇంకా ఎంత మందిని కాటు వేస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌కు చెందిన పాశ్వాన్ గురుదేవ్, పాశ్వాన్ చందా దంపతులు గురువారం ఉదయం తమ ఐదేండ్ల కూతురు పాశ్వన్ రాయాన్షుతో కలిసి షాపింగ్ కోసం శోభనకాలనీ వైపు వెళ్తున్నారు. అక్షయ్ ఎన్‌క్లేవ్‌లో ఓ పిచ్చి కుక్క పాశ్వన్ రాయాన్షును కరవడంతో గాయాలయ్యాయి. అక్కడితో ఆగకుండా ఆ కుక్క శోభనకాలనీ మార్కెట్‌లో మరో ఆరుగురిని కాటేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఐదేండ్ల బాలికతో పాటు పలువురిని కాటేసి అలజడి సృష్టించిందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నకిలీ ఔషధ తయారీ కేంద్రంపై దాడులు

మల్టీ నేషనల్ కంపెనీల బ్రాండ్‌తో మందుల తయారీ

దూలపల్లి టు ఢిల్లీ కేంద్రంగా సరఫరా

ఇద్దరు నిందితుల అరెస్టు, 50 లక్షల సొత్తు సీజ్

వివరాలను వెల్లడించిన మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 4: మల్టీలెవల్ బ్రాండ్ పేర్లతో నకిలీ ఔషధాలను తయారు చేస్తున్న ఓ ముఠా గురువారం పోలీసులకు చిక్కింది. ఈ వివరాలను మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి వెల్లడించారు. ములుగు జిల్లాకు చెందిన గిర్నేని గోపాల్ (42) నగరానికి వలసొచ్చి నిజాంపేటలోని మధురానగర్ సాయిబాలాజీ హైట్స్‌లో ఉంటున్నాడు. 2001లో అతడు కూకట్‌పల్లిలో హరిణి ఇండస్ట్రీస్ పేరుతో ప్లాస్టిక్ మోల్డింగ్ కంపెనీని స్థాపించాడు. కొవిడ్‌తో నష్టపోయాడు. దీంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే మార్గాన్ని అన్వేషిస్తున్న తరుణంలో అతడికి ఢిల్లీకి చెందిన నిహాల్ పరిచయమయ్యాడు. ఢిల్లీ నుంచి గ్రాన్యులేటెడ్ ట్యాబ్లెట్, ప్యాకింగ్ మెటీరియల్స్, లేబుల్స్, అల్యూమినియం స్ట్రిప్ ఫాయిల్స్ తదితర వస్తువులను పంపిస్తానని, తనకు ప్యాకింగ్ చేసి ఇవ్వాలని, దీంతో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించేందుకు అవకాశం ఉంటుందని సలహా ఇచ్చాడు. దీంతో గోపాల్‌తో పాటు జగద్గిరిగుట్టలో ఉంటున్న రామకృష్ణ(40)ను బిజినెస్ పార్టనర్‌గా చేర్చుకున్నాడు. దూలపల్లిలో ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. అందులో ఢిల్లీ నుంచి నిహాల్ పంపిన మల్టీనేషనల్ బ్రాండ్ ఉన్న ఎప్టాయిన్, వాసాగ్రెయిన్ టాబ్లెట్స్.. ముడి సరుకుతో పాటు వాటి తయారీ పరికరాలను అడ్డదారుల్లో దూలపల్లికి దిగుమతి చేసుకున్నారు. ఆరు నెలలుగా టాబ్లెట్స్ కోడింగ్‌తో పాటు నకిలీ ఔషధాలను తయారు చేసి, తిరిగి ఢిల్లీలోని నిహాల్‌కు పంపిస్తున్నారు.

సమాచారం ఇలా..

దూలపల్లిలో ఉన్న నకిలీ ఔషధ తయారీ కేంద్రం గురించి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, డ్రగ్ కంట్రోల్ జనరల్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోలర్ విభాగం అధికారులు మూకుమ్మడిగా సోదాలు జరిపారు. ఈ సోదాల్లో నకిలీ ఔషధాలు తయారీకి ఉపయోగిస్తున్న ముడి సరుకుతో పాటు మిషనరీని స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సోదాల్లో రూ.25 లక్షల విలువజేసే ముడి సరుకు, రూ.25 లక్షల విలువజేసే పరికరాలను సీజ్ చేసి, ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించామని, ప్రధాన సూత్రధారి నిహాల్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

WATER PROOFING

★ సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

HOME TUITIONS

★ Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 7 జులై-అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్-చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్-కాశీయాత్ర, 10 డిసెంబర్-రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★ VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★ 1 లక్షకే 121 గజాల ప్లాట్... పండ్ల మొక్కలతో, హైవే రోడ్‌కు 5 Km., 100 ఎకరాల మెగా వెంచర్, స్పాట్ రిజిస్ట్రేషన్, తక్కువ ధర వున్నప్పుడే కొనండి, నారాయణఖేడ్. Cont: 8500664291. NT-325865

★ DTCP Approved Golf Resort Sandalwood Farm Plots, Near Aleru & Salvapur, 120, 240 Sq.yard Plots, Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

PLOT FOR SALE

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★ బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★ FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★ గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★ 39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

WANTED

★ హైదరాబాద్‌నందు మైనమ్మగూడలో (కొంపల్లికి దగ్గరలో)గల 200 మంది స్టూడెంట్